ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొంటున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఘనంగా గణిత దినోత్సవం

ఇల్లంతకుంట/రుద్రంగి/సిరిసిల్ల రూరల్/ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్/తెలంగాణచౌక్/ వేములవాడ టౌన్, డిసెంబర్ 22: గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లాలోని పలు పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణితశాస్త్రంపై రామానుజన్ చేసిన పరిశోధనలను విద్యార్థులకు వివరించారు. పలు పాఠశాలల్లో గణిత ప్రాముఖ్యతను తెలిపేలా 1729 అక్షరాల రూపంలో విద్యార్థులు కూర్చుని వేడుకలు జరుపుకొన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌తోపాటు పలు పాఠశాలల్లో శ్రీనివాస రామానుజన్ జయంతిని నిర్వహించారు. రంగోళి, గణిత ప్రతిజ్ఞ, గణి త పద్యాలు, చిత్రలేఖనం, ఉపన్యాస, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఇల్లంతకుంటలో ఇన్‌చార్జి హెచ్ఎం మహేశ్‌చంద్ర, ఉపాధ్యాయులు ఉన్నారు. అలాగే రుద్రంగిలో ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, కరస్పాండెంట్ ఎలిగేటి నరేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు. తంగళ్లపల్లిలోని తెలంగాణ గిరిజన మహిళ సంక్షేమ డిగ్రీ కళాశాలలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ రజినీ, వైస్ ప్రిన్సిపాల్ సుధాసింధు, గణిత విభాగం హెచ్‌వోడీ శైలజ, అధ్యాపకులు ఉన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం గుండా రం ప్రాథమికోన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌ను సన్మానించారు. ఇక్కడ ఉపాధ్యాయులు ఉన్నారు. అలాగే ముస్తాబాద్ మండలం పోత్గల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కౌన్ బనేగా జ్ఞానపతి కార్యక్రమాన్ని హెచ్ఎం సురభి రాధాకిషన్‌రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. చార్టులు, వర్కింగ్ మోడల్స్, గణిత మోడల్స్, గణిత రంగవల్లికలు, శ్రీనివాస రామానుజన్ చిత్రపటాలు, తయారు చేసి ప్రదర్శించిన విద్యార్థులకు భారతి ఫౌండేషన్ సహకారంతో బహుమతులు అందించారు. జిల్లా కేంద్రంలోని నెహ్రూనగర్ ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో, వికాస్ డిగ్రీ కళాశాలలో రామానుజన్ చిత్రపటాకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ హెచ్ఎం భాగ్యరేఖ, ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రావు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు ఉన్నారు. వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్‌స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రతి విద్యార్థి రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కరస్పాండెంట్ సన్నిధి వెంకటకృష్ణ, ప్రిన్సిపాల్ కళ్యాణ్‌కుమార్ సూచించారు.

రుద్రంగి: కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో 1729 ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

ప్రగతి పథంలో తంగళ్లపల్లి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ సహకారంతో అభివృద్ధి
- సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడిగెల మానస
- వాడివేడిగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వేణుగోపాల్‌రావును సన్మానిస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ మానస, జడ్పీటీసీ మంజుల, ఏఎంసీ చైర్‌పర్సన్ సరస్వతి,ఎంపీడీవో

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 22: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ సహకారంతో తంగళ్లపల్లి మండలం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో పయనించి ఆదర్శంగా నిలిచిందని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పడిగెల మానస అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చిక్కాల రామారావు మాట్లాడుతూ, ఏమైనా సమస్యలుంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ప్రత్యేక చొరవతో పరిష్కరించుకుందామని సూచించారు. మండల సమగ్రాభివృద్ధికి సహకరించిన సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులకు ఎంపీపీ పడిగెల మానస జ్ఞాపికలు అందించి సన్మానించారు. అంతకుముందు సమావేశంలో బడ్జెట్, సవరణ బడ్జెట్‌ను ఆమోదించారు. ఇక్కడ ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతి, పీఏసీఎస్ చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో లచ్చాలు, వైస్ఎంపీపీ అంజయ్య, ఎంపీటీసీలు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చెన్నమనేని వెంకట్రావు, వలకొండ వేణుగోపాలరావు, సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

జడ్పీటీసీని నిలదీసిన ఎంపీటీసీ అంతయ్య

సర్పంచుల బిల్లుల విషయంలో చర్చ జరుగుతుండగా, జడ్పీటీసీ మంజుల మాట్లాడుతూ, కేటీఆర్ సార్ తమను కలిసే అవకాశం ఇవ్వలేదని పేర్కొన్నారు. దీంతో స్పందించిన ఎంపీటీసీ కోడి అంతయ్య జడ్పీటీసీ మంజులను నిలదీశారు. జడ్పీటీసీగా రెండుసార్లు అవకాశం ఇచ్చారని, తొమ్మిదిన్నర ఏండ్లు అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యారని, కనీసం కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపకుండా కలువలేదని అనడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా రామన్నకు క్షమాపణలు చెప్పి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దీంతో జడ్పీటీసీ మంజుల, ఎంపీటీసీ అంతయ్య మధ్య వాగ్వాదం కాగా, ఎంపీపీ మానస, సెస్ చైర్మన్ రామారావు సముదాయించారు. తర్వాత ఎంపీడీవో చాంబర్‌లో కోడి అంతయ్యతో జడ్పీటీసీ మంజుల భర్త రాంలింగారెడ్డి వాగ్వాదానికి దిగారు. రాజీనామా చేయాలని నువ్వేందుకు అడుగుతున్నావు? నీకేం అవసరం? మీటింగ్‌లో అడుగుతావా? అంటూ కోడి అంతయ్యపై రాంలింగారెడ్డి ఫైర్ అయ్యాడు. కేటీఆర్‌ను అన్నందుకే అన్నానని అంతయ్య బదులు చెప్పాడు. దీంతో వాగ్వాదం పెరిగి, మాటల యుద్ధం జరిగింది. సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, పడిగెల రాజు, ఏఎంసీ చైర్‌పర్సన్ సరస్వతి, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు కల్పించుకుని ఇద్దరిని సముదాయించారు.

సద్వినియోగం చేసుకోవాలి

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 22: రైతు ఉత్పత్తిదారుల సేవా కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు కోరారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరులో ఏర్పాటు చేసిన రైతు ఉత్పత్తి సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. సేవా కేంద్రంలో సభ్యత్వం పొందిన రైతులకు తక్కువ ధరలకు ఉత్పత్తులు, వినియోగించే యంత్ర పరికరాలు లభిస్తాయన్నారు. ఇక్కడ కౌన్సిలర్లు చెన్నమనేని కీర్తి, భూక్యా రెడ్యానాయక్, లింగంపల్లి సత్యనారాయణ, భాస్కర్, మాజీ సర్పంచ్ ర్యాకం రమేశ్, బీఆర్ఎస్ నేతలు గండ్ర రమేశ్‌రావు, ఉలిచె నారాయణ, రెడ్డిమల్ల దేవయ్య, జూపల్లి కృష్ణారావు, సంఘం డైరెక్టర్లు, సభ్యులు, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 22: తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన పాస్టర్ డానియల్ కుటుంబాన్ని శుక్రవారం మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ నేత కోడి అంతయ్య పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

గ్రామ పంచాయతీలుగా మార్చండి

- మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవికి ఆయా గ్రామాల నాయకుల వినతి

చైర్‌పర్సన్ మాధవి, ఇన్‌చార్జి కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న ప్రజాప్రతినిధులు

వేములవాడ, డిసెంబర్ 22: వేములవాడ మున్సిపల్‌లో విలీనం చేసిన గ్రామాలను తిరిగి గ్రామ పంచాయతీలుగా మార్చేందుకు తీర్మానం చేయాలని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, ఇన్‌చార్జి కమిషనర్ మహేశ్‌కుమార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. మున్సిపల్‌లో విలీనమైన కోనాయపల్లి, తిప్పాపూర్, శాత్రాజ్‌పల్లి, నాంపల్లి, అయ్యోరుపల్లిని తిరిగి గ్రామ పంచాయతీలుగా మా ర్చేందుకు తీర్మానించాలని కోరారు. ఇక్కడ కౌన్సిలర్లు రెండుమిద్దెల జయ, జడల లక్ష్మి, జోగిని శంకర్, నేతలు ఎర్రం మహేశ్, శ్రీనివాస్, రాజమల్లయ్య, తదితరులు ఉన్నారు.

ఘనంగా గీతా జయంతి ఉత్సవాలు ప్రారంభం

వేములవాడ టౌన్, డిసెంబర్ 22: వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో శుక్రవారం గీతా జయంతి ఉత్సవాలను ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అనుబంధ దేవాలయాలలో దేవతామూర్తులకు ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. ఉదయం అర్చకులు పుణ్యాహవాచనం, మండ ప ప్రవేశం, శ్రీ లక్ష్మీ అనంతపద్మనాభ స్వామివారికి, అనుబంధ ఆలయాల దేవతామూర్తులకు ప్రత్యేక అర్చనలు చేశారు. నాగిరెడ్డి మండపంలో గీతా హోమం ఘనంగా నిర్వహించారు. సంస్కృత పాఠశాల, కళాశాల విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను పఠించారు. సాయంత్రం అష్టావధాని తిగుళ్ల శ్రీహరిశర్మ ఆధ్వర్యంలో శ్రీమద్భాగవతం, దశమస్కంధ పురాణ ప్రవచనం జరిగింది. కార్యక్రమంలో అర్చకులు గోపన్నగారి గణేశ్, శివప్రసాద్, సంస్కృత కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్, అష్టావధాని తిగుళ్ల శ్రీహరిశర్మ, ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డి మండపంలో గీతాహోమం నిర్వహిస్తున్న అర్చకులు

ఇన్‌చార్జి కమిషనర్‌గా మహేశ్‌కుమార్

వేములవాడ, డిసెంబర్ 22: వేములవాడ మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్‌గా తహసీల్దార్ మహేశ్‌కుమార్ నియమితులయ్యారు. కమిషనర్ అన్వేష్ జనవరి ఒకటో తేదీ వరకు సెలవుపై వెళ్లగా, తహసీల్దార్ మహేశ్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాలు జారీ చేశారు.

ఇన్‌చార్జి కమిషనర్ మహేశ్‌కుమార్ ➤

కార్యవర్గం ఎన్నిక

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 22: సిరిసిల్ల ఆర్ఎంపీ, పీఎంపీ కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుడిక్యాల రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా అలువాల ఈశ్వర్, కోశాధికారిగా జడల అశోక్ ఎన్నికయ్యారు. ఇక్కడ రాష్ట్ర అధికార ప్రతినిధి బెజ్జంకి రవీందర్, జోనల్ గౌరవాధ్యక్షుడు మిట్టపల్లి రాజమౌళి, కార్యదర్శి నర్సింహారాజు, జిల్లా అధ్యక్షుడు దాసి రాజమల్లు, తదితరులు ఉన్నారు.

మొక్క నాటి.. విషెస్ చెప్పి

సుద్దాలలో మొక్క నాటుతున్న ప్రకృతి ప్రకాశ్ కూతురు బ్లెస్సీ

కోనరావుపేట, డిసెంబర్ 22: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూతురు ఆలేఖ్య బర్త్‌డే సందర్భంగా ప్రకృతి ప్రకాశ్ కూతురు బ్లెస్సీ శుక్రవారం సుద్దాల గ్రామంలో పూల మొక్క నాటి శుభాకాంక్షలు చెప్పింది. గతంలో కేటీఆర్ బ్లెస్సీని మా ఆలేఖ్య లాగ ఉన్నావంటూ ప్రేమతో పలుకరించిన మాటలను గుర్తు చేసింది. ఆలేఖ్య మరెన్నో బర్త్ డే వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించింది

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ బానోతు నవీన్ S/o. అంజయ్య, R/o. రుద్రంగి గ్రామం మరియు మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీ స్థలం దీనియొక్క విస్తీర్ణం: 1694 చ.గజాలు దీని యొక్క సర్వేనెంబర్. 103/ఆ/2/1/2, రుద్రంగి గ్రామం మరియు మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినములలోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 22-12-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల. జి॥ రాజన్న సిరిసిల్ల.

కనులపండువగా
అయ్యప్ప పడిపూజ

స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న అయ్యప్పస్వాములు

చందుర్తి, డిసెంబర్ 22: మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఆలయ ఆవరణలో శుక్రవారం అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురుస్వామి పండితుల మేఘరాజ్‌శర్మ ఆధ్వర్యంలో మహా పడిపూజ మహోత్సవాన్ని ఘనంగా చేపట్టారు. స్వామి యే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వా మి శరణం అయ్యప్ప.. అంటూ అయ్యప్ప స్వామినామ స్మరణ తో చందుర్తి మార్మోగింది. ఈ మహా పడిపూజ మహోత్సవానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడ సర్పంచ్ సిరికొండ ప్రేమలత- శ్రీనివాస్, ఉప సర్పంచ్ సిర్రం తిరుపతి, ఎంపీటీసీ పులి రేణుక- సత్తయ్య, అయ్యప్ప స్వాములు రాజూరి సద్గుణాచారి, రాజురి విష్ణు, రాజూరి రవీందర్, చిలుముల అరుణ్‌స్వామి, పీ మధు, బాచెట్టి సంతోష్‌కుమార్, రాజూరి రఘు రాం, చిలుముల రాకేశ్, బొడిగె అనిల్, ఒంటెద్దు శ్రీకాంత్, కత్తి సునీల్, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేపై ఠాణాలో ఫిర్యాదు

ఇల్లంతకుంట, డిసెంబర్ 22: అసెంబ్లీ సమావేశాల్లో మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీపై మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుల, మతవిద్వేషాలు రెచ్చగొట్టేందుకే ఓవైసీ తన స్థాయిని మించి మాట్లాడుతున్నారని, ఎంఐఎం పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఇక్కడ ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, నాయకులు కరుణాకర్‌రెడ్డి, రమేశ్, స్వామి, లింగం, ప్రభాకర్, తిరుపతి, జమాల్, రజినీకాంత్, రాజేశం, అశోక్, మహేశ్, ఎల్లయ్య, నరేశ్, తదితరులు ఉన్నారు.

గర్భిణులకు సరైన చికిత్స అందించాలి

కలెక్టరేట్, డిసెంబర్ 22: రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులను గుర్తించి వారికి సలహాలు అందిస్తూ, సరైన చికిత్స అందించాలని టీవోటీ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వాతి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో డీఎంహెచ్‌వో డాక్టర్ సుమన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు ఇంటిగ్రేటెడ్ హైరిస్క్ ప్రెగ్నెన్సీ మేనేజ్‌మెంట్ ప్రొటోకాల్స్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి మాట్లాడుతూ, పోషకాహారం లోపం లేకుండా గర్భిణులకు సరైన సూచనలు, సలహాలు అందించాలన్నారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారంపై పలు సూచనలు చేశారు. ఇక్కడ డాక్టర్ రేఖ, డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ రజిత, డాక్టర్ నహిమ, హెచ్ఈ బాలయ్య, తదితరులు ఉన్నారు.

శ్రీగాధలో అయ్యప్ప చక్రస్నానం

కొలనులో అయ్యప్ప చక్రస్నానం నిర్వహిస్తున్న ఎంపీపీ శరత్‌రావు, మాలధారులు

గంభీరావుపేట, డిసెంబర్ 22: మండలంలోని శ్రీగాధలో ముస్తాబాద్ ఎంపీపీ జనగామ శరత్‌రావు శుక్రవారం అయ్యప్ప స్వామి చక్రస్నానం నిర్వహించారు. శరత్‌రావు వ్యవసాయ క్షేత్రంలోని నీటి కొలనులో స్వామివారికి చక్ర స్నానం నిర్వహించి, అనంతరం మాలధారులతో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదం అందించారు. ఇక్కడ ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, మాలధారులు, తదితరులు ఉన్నారు.

రాజన్న ఆలయంలో రద్దీ

ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

వేములవాడ టౌన్, డిసెంబర్ 22: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయం శుక్రవారం రద్దీగా కనిపించింది. వేకువజాము నుంచే భక్తులు పవిత్ర ధర్మగుండంలో స్నానాలు ఆచరించి కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకొని, రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకున్నారు. క్యూలో గంటల తరబడి నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. వివిధ ఆర్జిత సేవల ద్వారా రాజన్నకు సుమారు రూ.16లక్షల ఆదాయం సమకూరిందని, రాజన్నను 10వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని అధికారులు వెల్లడించారు.

ఆడబిడ్డలకు వరం 'కల్యాణలక్ష్మి'

- జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి
- పలువురు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

గోరంటాలలో కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న జడ్పీటీసీ విజయ

మండల పరిషత్‌లో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వెంకటరమణారెడ్డి

గంభీరావుపేట, డిసెంబర్ 22: పేదింటి కుటుంబాల ఆడబిడ్డల పెండ్లికి గత కేసీఆర్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సాయం చేసి అండగా నిలిచిందని జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ పేర్కొన్నారు. శుక్రవారం గోరంటాలలో నలుగురు లబ్ధిదారులకు లక్షా నూటాపదహారు రూపాయల చొప్పున మంజూరైన చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొలుముల అంజమ్మ, ఎంపీటీసీ ఎర్రం అంజిరెడ్డి, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, కొలుముల బాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

32మందికి చెక్కుల పంపిణీ

ఇల్లంతకుంట, డిసెంబర్ 22: మండల పరిషత్ కార్యాలయంలో 32మందికి కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశామని ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఆయా గ్రామాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇక్కడ డీటీ సత్యనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

గంగాధర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మనోహర్‌రెడ్డి

రుద్రంగి, డిసెంబర్ 22: అధైర్యపడొద్దు.. అండగా ఉంటామని బాధిత కుటుంబానికి వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి భరోసానిచ్చారు. మండల కేంద్రానికి చెందిన మోతె గంగాధర్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం ఆయన పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ చందుర్తి మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, నాయకులు చెప్యాల గణేశ్, కొడగంటి శ్యామ్, మరిగడ్డ నరేశ్, బోయిని మహేందర్, గంగాధర్, మహేశ్ ఉన్నారు.

నామాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

ముస్తాబాద్, డిసెంబర్ 22: ముస్తాబాద్ మండలం నామాపూర్‌లో మేడ్చల్‌కు చెందిన మెడిసిటీ దవాఖాన ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జూకంటి వెంకటేశ్వర్‌రావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇక్కడ సర్పంచ్ వెలుముల విజయ, ఎంపీటీసీ రజిత, వైద్యులు సుమనచతుర్వేది, రాజ్నాథ్, తేజస్వి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

శిబిరంలో పాల్గొన్న వారికి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 21: సిరిసిల్లలోని బీవైనగర్ బెతస్తాబాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ ముందస్తు వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు క్రైస్తవులకు నూతన వస్త్రాలు, కేక్‌లు, స్వీట్లు పంపిణీ చేశారు. పాస్టర్ శ్యామ్‌కల్వల శాంతి ప్రార్థనలు చేశారు. ఇక్కడ జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సర్వర్‌పాషా, ఆర్డీవో ఆనంద్‌కుమార్, తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

డేకేర్ సెంటర్‌లో దుప్పట్ల పంపిణీ

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 22: లయన్స్ క్లబ్ సభ్యుడు వంగాల శ్రీనివాస్-మంజుల దంపతుల కూతురు శృతి పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని వృద్ధుల సంరక్షణ కేంద్రంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఇక్కడ క్లబ్ అధ్యక్షుడు పయ్యావుల రామచంద్రం, కార్యదర్శి భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

పుస్తెమట్టెల అందజేత

వేములవాడ రూరల్, డిసెంబర్ 22: వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లిలో మారాజు తిరుపతి కుతూరు వివాహానికి కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో శుక్రవారం పుస్తెమట్టెలు అందించామని గ్రామ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి తెలిపారు. ఇక్కడ మాజీ సర్పంచ్ మల్లేశం, సూపర్‌వైజర్ దేవరాజం ఉన్నారు.